
# అంతర్దర్శనం

'సంఘమిత్ర




"తమరు బోర్డు మెంబరని తెలిసింది. అంతే మాటిచ్చేసాను"– గురవయ్య గొణిగాడు.

"బోర్డు మెంబరేం ఖర్మ. బోర్డుకు నేనే పెద్ద"– రాజారావు నవ్వుతూ చెప్పాడు.

"అదే... అదే... తమరీ వుపకారం చెయ్యాలి తప్పదు"

కాసేపు యిరువురి మధ్యా ఎయిర్ కండిషనర్ సన్నగా చేస్తున్న శబ్దం.

"నీకు తెలుసా మా అమ్మాయి పెళ్లి నిశ్చయమైంది" రాజారావు కాఫీ చప్పరిస్తూ మాట మార్చాడు.

గురవయ్యకు సంతోషమైంది. డివిజినల్ ఇంజినీరు రాజారావు తీరే అంత. తన ఉద్దేశ్యాన్ని సూటిగా చెప్పడు. కేసు నెగ్గినట్టే అనుకున్నాడు, గురవయ్య.

"సంతోషం పెండ్లి రెండ్రోజులూ విందు, వినోదాలకయ్యే ఖర్చు ఉడతా భక్తిగా నేను భరిస్తాను. కాదనకండి"– అన్నాడు గురవయ్య.

రాజారావు ఆలోచించాడు. రెండ్రోజులకయ్యే ఖర్చు సుమారుగా పాతిక వేలకు మించే వుంటుంది.

"అబ్బె... బ్బే..." రాజారావు డిప్లొమసీ ప్రదర్శించాడు. ఇంజినీరింగులో 'డిప్లొమసీ' చెప్పరు. జీవితంలో గెలవడానికి డిప్లొమసీ అవసరం తప్పనిసరియని గ్రహించి, రాజారావు చాల కష్టపడి నేర్చుకున్నాడు.

"విందు గురించి కాదు. డెకరేషన్ ఏర్పాట్ల గురించి ఆలోచిస్తున్నాను."

"మీరేం కంగారు పడకండి మనుష్యుల్ని పంపుతాను. ఏం చేయాలో చెప్పండి. అంతా వాళ్లు చూసుకుంటారు" కంట్రాక్టరు గురవయ్య గొంతులో బిల్లు ప్యాసైన ఆనందం.

రాజారావు నవ్వుతూ అడిగాడు, "అతను మీకు బంధువా"

గురవయ్య సమాధానంగా చిన్నగా నవ్వి, చిన్న చీటీపై వివరాలు వ్రాసి యిచ్చి, పనుందంటూ సెలవు తీసుకున్నాడు.

బేరం ఒకమారు సెటిల్ అయ్యాకా గురవయ్య వంటి పెద్ద కంట్రాక్టర్లు ఒక్క క్షణం కూడా నిలువరు. రాజారావుకు తెలుసు, ఆ కుర్రవాడు గురవయ్యకు అల్లుడు కాబోతున్నాడని. ఏమైతేనేం? తనక్కూడా బాగానే కిట్టింది. అసలు గురవయ్య ఊరికనే యీ పని చేయాలని పట్టుపట్టినా రాజారావు చేసి పెట్టవలసిందే. ఆ యిరువురికీ వున్న సంబంధం అటువంటిది మరి. ఒకరి వల్ల ఒకరు బాగుపడ్డారు. ఒకరొకరు వాడుకున్నారు. మొత్తానికి గురవయ్య పాతిక వేలు ఖర్చుతో అల్లుడ్ని ఇంజినీరు చేసేస్తున్నాడు, అనుకున్నాడు రాజారావు.

* * * *

'గెస్ట్‌హవుస్' కిటకిట లాడుతోంది.

వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని దర్శించి వస్తున్న మంత్రిగారు మందీ మార్బలంతో అక్కడ బస చేసారు. మంత్రిగారి గౌరవార్థం విందును ఏర్పాటు చేసిన హెూస్టుకు వరదలో కొట్టుకొచ్చినట్లు మంత్రిగారి వెంట వచ్చిన జనాన్ని చూసి మతిపోయినంత పనైంది. మంత్రులు యిటువంటి సందర్భాలలో పార్టీ కార్యకర్తలతో చాలా ఫ్రీగా వుంటారని, పూర్తి లిబర్టీ యిస్తారనీ క్రొత్తగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, రాబోయే ఎన్నికలలో పార్టీ టికెట్ సంపాదించాలని అనుకుంటూన్న హెూస్టుకు పాపం! తెలీదు. ఎలాగైతేనేం విందు పూర్తయింది.

విందారగించిన మంత్రిగారు కాసేపు వరండాలో కూర్చున్నారు. ఒక్కొక్కరే మంత్రిగారి చుట్టూ చేరారు. అందరూ వచ్చాక మంత్రిగారు మాట్లాడేరు.

"మనిషికి ప్రేణం వొప్పుడు పోద్దో తెలీదు. వొరుసం వొప్పొస్తదో ఎరికుండదు. నేను సేతూన్న యీ మంతిరి పదవీ అంతే. ఎప్పుడొస్తదో, ఎణగపోద్దో టికానీ లేదు. అందుకే నాకు ఓట్లు ఏయిచ్చిన మీకు ఏధైన మంచి సెయ్యాలనుకుంటే యిలాటప్పుడే సెయ్యాల. ఎవురెవురికేటికావాలో కాయితా ఢ్రాసి సెక్రెటీ బాబుకివ్వండి. నేను సెయ్యో దగింది సేతాను. యిక మర్నాకు చెలవ"

మాట్లాడడం పూర్తి చేసి భుక్తాయాసం తీర్చుకునేందుకు మంత్రిగారు లోపలికి నడిచారు. రాజారావుకు మంత్రిగారు చెప్పింది నిజమే ననిపించింది. పీరి వెలుగు అయిదేండ్లు, మహా అయితే పదేండ్లు! ఈలోగా అదృష్టం వక్రిస్తే

అవిశ్వాస తీర్మాణం లేదా హైకమాండ్ చిన్నచూపు ఎలానూ వుండనే వున్నాయి. మరి అధికారుల సంగతో?- కొంచెం జాగ్రత్తగా వుండి పనుల్ని చక్కదిద్దుకుంటే జీవితం పొడవునా సంపాదించుకోవచ్చు. రాజారావు తనెంతో అదృష్టవంతుడ్ననుకున్నాడు.

"మిమ్మల్ని పిలుస్తున్నారు" ఎవరో వచ్చి చెప్పారు.

"ఎవరూ"- అంటూ ఆ మాట చెప్పిన వ్యక్తి చూపిన దిశగా చూసాడు. సెక్రటరీ, చిన్నగా నవ్వుతు తనను రమ్మని సైగ చేసాడు.

రాజారావు దగ్గరకు వెళ్ళి వినయంగా నిల్చున్నాడు.

"ఉండండి. మీతో కాస్త మాట్లాడాలి"- సెక్రటరి రాజారావు నుద్దేశించి చెప్పాడు. కాసేపటికి సోఫాలోంచి లేచి రాజారావును కొంచెం ప్రక్కకు తీసుక వెళ్లాడు.

"మీరు పెట్టుకున్న దరఖాస్తు ప్రస్తుతం మా పరిశీలనలో వుంది" సెక్రటరి రాజారావును కాకుండా మరెవర్నో ఉద్దేశిస్తున్నట్లు ఎటో చూస్తూ చెప్పాడు.

రాజారావు అటువైపు చూసాడు. అక్కడెవరూ లేరు. సెక్రటరీలు యిలానే మాట్లాడుతారు కాబోలు అనుకున్నాడు. అతడికి ఏం చెప్పాలో వెంటనే తట్టిందికాదు. రావలసిన చీఫ్ ఇంజినీరు పోస్టు ఎలిగేషన్లు వున్నాయనే కారణంగా యింకొకరి కిచ్చారు. రాజారావుకు కోపం వచ్చి, యిన్నాల్లూ తను డిపార్టుమెంటుకు ఎలా సేవ చేసింది తెలియజేస్తూ ప్రమోషనుకు తను అన్ని విధాలా యోగ్యుడని విన్నవించుకున్నాడు.

"మరేం ఫరవాలేదు. నేను చేయవలసిన దంతా చేస్తాను"-సెక్రటరీ భరోసా యిచ్చారు.

"బేరం పెడతాడా?"- అనుకున్నాడు రాజారావు. బోడి ప్రమోషను ఎవడిక్కావాలి? పైగా ఆ పోస్టుకుపోతే సంపాదన కూడా తగ్గిపోతుంది. ఇలా అనుకోవడమైతే అనుకున్నాడు గానీ, రాజారావుకు మనసులో ఏదో మూల చీఫ్ యింజినీర్ కావాలనే కోరిక ఉంది.

సెక్రటరి రాజారావులో వచ్చిన మార్పును గుర్తించి, చిన్నగా నవ్వుతూ, "ఈ కేసు మీరు స్వయంగా చూడాలి. నాకు బాగా కావలసినవాడు. మినిష్టరుగారితోనే చెప్పివుందును. గానీ అంతవరకూ ఎందుకూ"- అంటూ చిన్న స్లిప్ రాజారావు చేతికి అందించాడు.

సెక్రటరీ యిచ్చిన స్లిప్ అందుకుని, ఓమారుచూసి పదిలంగా జేబులో పెట్టుకుని, శలవు తీసుకున్నాడు రాజారావ్.

* * * * * *

గెస్టు హవుస్ నుండి బయలుదేరి రాజారావు సరాసరి ఆఫీసుకు వచ్చాడు.

అప్పటికే పి. ఎ. రావలసిన ఫైలు సిద్ధం చేసి టేబిలుమీద ఎదురుగా వుంచాడు. "ఈరోజు దీని సంగతి తేల్చకపోతే కాంపిటీషన్ యింకా పెరిగి మంత్రులు రంగ ప్రవేశం చేస్తారు". అనుకొంటూ రాజారావు ఎదురుగా వున్న ఫైలు అందుకున్నాడు.

ఫైలు కవరుమీద "రిక్రూట్‌మెంట్ టు ది పోస్ట్ ఆఫ్ అసిస్టెంట్ ఇంజనీర్"- అని గుండ్రంగా వ్రాసివుంది. ఫైలు తెరిచి కాగితాలు ఒక్కొక్కటీ తిరుగవేసాడు. "డ్రాఫ్టు ఆర్డరు ఆఫ్ మెరిట్ లిస్ట్" మాత్రం పూర్తయింది. ఒక్కొక్క అభ్యర్థికి వ్రాత పరీక్షలో వచ్చిన మార్కులూ, ఓరల్ ఇంటర్‌వ్యూలో ఆప్టిట్యూడ్ పరీక్షించి తమకు తోచిన విధంగా తతిమ్మా నలుగురు బోర్డు మెంబర్లు వేసిన మార్కులూ వేర్వేరు కాలమ్స్‌లో వేసి వున్నాయి. రాజారావు అసెస్‌మెంటుకు సంబంధించి మార్కులు వేయడానికి ఓ కాలమ్ ఖాళీగా వుంది. ఈ పద్ధతంతా పకడ్బందీగా రాజారావ్ స్వయంగా నిర్వహిస్తాడు.

'డ్రాఫ్టులిస్టు' ఓమారు పరిశీలనగా చూస్తూ, జేబులోంచి సెక్రటరీగా రిచ్చిన స్లిప్ తీసాడు. ఉదయం కంట్రాక్టరు గురవయ్య చెప్పిన కేసు కూడా చూసాడు. ఒకటీ, రెండూ తేడాల్తో ఇద్దరికీ ఒకేలా మార్కులు వచ్చాయి. పెన్సిలు అందుకుని, రెండు పేర్లకు ఎదురుగా తను మార్కులు వేయవలసినచోట చిన్న చుక్కల్ని పెట్టాడు. తర్వాత పేర్లని క్యాజువల్‌గా చూసాడు.

ఒక పేరువద్ద రాజారావు చూపులు నిలిచాయి. ఆ అభ్యర్థికి వ్రాత పరీక్షలో అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. రాజారావుకి ఆ పేరు బాగా జ్ఞాపకం వుంది. మరోమారు చూసాడు. బోర్డు మెంబర్సు ఓరల్ ఇంటర్‌వ్యూలో తగ్గించి అసెస్‌మెంట్ వేసినా మొత్తంమీద అందరికంటే ఎక్కువ మార్కులే వచ్చాయి. రాజారావు యిబ్బందిగా కుర్చీలో కదిలాడు.

"వెధవ మరీ యింత తెలివిగా లేకపోతేనేం?" అనుకున్నాడు.


అతనికి ఇంటర్‌వ్యూ రోజు గుర్తొచ్చింది. ఆ రోజు కూడా యింతే. ఈ అభ్యర్థి రాజారావుకు బాగా యిబ్బంది కలిగించాడు. నలుగురి బోర్డు మెంబర్లు అడగవలసినవి పూర్తయ్యాక రాజారావు వంతు వచ్చింది. రాజారావు సూటిగా చూసా డతడ్ని. ఎర్రని ఛాయ, సన్నగా చురుగ్గా బలంగా వున్న శరీరం, కళ్లల్లో కొట్టొచ్చినట్లు కనిపించే తెలివి పెదాలపై చిరునవ్వు. విజయగర్వం తొణికిసలాడుతున్న పలుచని ముఖం.

ఆ అభ్యర్థిని ఏం అడగాలో రాజారావ్‌కు ఏ పట్టాన తోచిందికాదు.

"ఈ ఉద్యోగం నీకు వస్తుందనుకుంటున్నావా?"

"అవును"- నిశ్చయంగా చెప్పాడా యువకుడు.

"రావాలనుకుంటే మాకు నచ్చిన విధంగా ప్రయత్నించి వుండాల్సింది"- రాజారావు మనసులో అనుకున్నాడు.



## మిథున్!

మిథున్‌చక్రవర్తి వ్యక్తిత్వం అంత మంచిదికాదట. శక్తిసామంత నిర్మించి అతి త్వరలో విడుదల చేస్తున్న 'దుష్మన్'లో తనకు అవకాశం దొరికేందుకు చుంకీపాండేని వెళ్లగొట్టాడు. సినిమాలో అవకాశం పోతే పోయింది. చుంకీ మాత్రం చాలా సంతోషంగా వున్నాడు. కారణం ఈ చిత్రానికి సంతకం చేసే ముందే 75 వేలు తీసుకున్నాడట. అవి తిరిగి యివ్వటంలేదు. అందుకే సినిమా పోయినా డబ్బు దక్కిందని సంతోష పడుతున్నాడు.

''ఒకవేళ రాకపోతే''- రాజారావు ప్రశ్నించాడు.

''ఇప్పుడు చేస్తున్నదే చేస్తాను. ట్యూషన్లు చెప్పుకోవటం''- ధీమాగా నవ్వుతూ సమాధానం చెప్పాడు యువకుడు.

రాజారావు యిబ్బందిగా సీట్లో కదిలాడు. ఒక్కక్షణం తన తండ్రి జ్ఞాపకొచ్చాడు. అతడిలో గత పాతికేండ్లుగా ఎన్నడూ కలుగని భావం కలిగింది. స్వయంగా అప్రూవ్‌చేసి బిల్సు పేమెంట్ చేయించిన రోడ్లు ఒక్క వాన జల్లుకే తుడిచి పెట్టుక పోయినప్పుడూ, భవనాలు అమాంతం కూలి ప్రాణనష్టం కలిగినప్పుడూ- అతడిలో ఎప్పుడూ యిట్టి భావం కలుగలేదు.

రాజారావ్ తండ్రి మధ్య తరగతి కుటుంబీకుడే. ఎన్నో కష్టాలకు ఓర్చి కొడుకును బి. ఇ. చదివించాడు. ఆ రోజుల్లో డిమాండు బావుండటంవల్ల రాజారావును ఉద్యోగం వెతుక్కుంటూ వచ్చింది. తర్వాత రాజారావు ఉద్యోగంలో తనకు కావలసిన దేమిటో వెతుక్కున్నాడు. అయితే అలా వెతుక్కుంటూన్న క్రొత్తలో రాజారావుకు తను తప్పు చేస్తున్నానేమోననిపించేది. కాన్షస్, అంతరాత్మ, పాపం, అన్యాయం, యిత్యాది అగోచర పదార్థాలు అడ్డు తగుల్తూండేవి. అయితే ఆ యా పదార్థాలకు ఫిజికల్ ఎగ్జిస్టెన్స్ లేనందున వర్తమాన ప్రపంచంలో వాటికి స్థానం లేదని రాజారావు కొద్దికాలంలోనే గ్రహించగలిగాడు. ఇలా గ్రహించాక

# అంతర్దర్శనం

రాజారావుకు తను చేస్తున్నవన్నీ ఒప్పులుగానే కనిపించాయి. అతడు అనతికాలంలోనే అంచెలంచెలుగా పైమెట్లకు చేరుకున్నాడు. భౌతిక ప్రపంచంలో బాగా సుఖ పడుతున్నాడని నలుగురూ ఆధార సహితంగా చెప్పుకునేందుకు కావలసిన హంగామా సమకూర్చుకున్నాడు. పెద్ద బంగ్లా, ఖరీదైన రెండు కార్లు, అర డజను పెద్ద కంపెనీల్లో షేర్లు, చక్రవృద్ధితో పెరుగుతూన్న బ్యాంకు బ్యాలెన్సులూ వగైరా చాలా వాటికి స్వంత దారుడయ్యాడు.

కొడుక్కి తగిన ఉద్యోగం దొరికినందుకు తండ్రి క్రొత్తలో చాలా సంతోషించాడు. క్రమేపీ రాజారావులో వస్తూన్న మార్పు, విచిత్ర మనస్తత్వం కొద్ది రోజుల్లోనే అర్థం చేసుకున్నాడు తండ్రి. వాదన పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. ఒకనాడు కొడుకు తండ్రిని 'నీమానానెనీ వూరుకో' అని హెచ్చరించాడు. ఆరోజే రాజారావు తండ్రి వేరుగా పోయాడు. తర్వాత కొన్నాళ్లకి పుణ్య క్షేత్రాలు తిరిగి రావడానికి బయలుదేరాడు. అంతే! మళ్లీ తిరిగి రాలేదు.

మనసు పొరల లోతులో చిన్నగా కదిలి బలంగా బయటకు తన్నుక వస్తున్న అనిర్వచనీయమైన భయంతో హృదయం గట్టిగా చప్పుడు చేసింది... ఎదురుగా వున్న అభ్యర్థిని చూస్తూ కాసేపు కళ్లు మూసుకున్నాడు.

''పోనీ ఈ ఒక్కడ్ని సెలక్టు చేస్తేనేం?'' అనిపించింది.

వెంటనే రాజారావుకు జ్ఞాపకం వచ్చింది. ''ఉన్నదే ఒక్క పోస్టుకదా!- అని. అంతే మరుక్షణంలో రాజారావు సర్దుకున్నాడు. తనకు తాను తమాయించుకుని, ఇంటర్‌వ్యూ పూర్తయినట్లు ప్రకటించాడు. ఇంటర్‌వ్యూ పూర్తయింది. అందరూ లేచి వెళ్లిపోబోతున్న తరుణంలో రాజారావ్ ఆ అభ్యర్థిని వెనక్కి పిలిచాడు, ఎలాగైనా ఓడిద్దామని.

అందరూ వచ్చి యథా స్థానాల్లో కూర్చున్నారు.

''ఇంటర్‌వ్యూ''- అంటే అర్థం రాజారావు అడిగాడు.

''అంతర్దర్శనం''- ఈ అభ్యర్థి తక్కున జవాబిచ్చాడు నవ్వుతూ.

''ఇక- నీ వెళ్ళొచ్చు'' అన్నాడు రాజారావ్ మిగిలిన మెంబర్ల వైపు నవ్వుతూ చూస్తూ. ఆ అభ్యర్థి వెల్తూ, వెల్తూ రాజారావ్‌కేసి పిచ్చివాడ్ని చూసినట్లు చూసి మరీ వెళ్లాడు.


అదే- ఆ చూపు రాజారావు పెన్సిలుని ఆ పేరుమీద నిలిపింది. రాజారావు చూపు ఆ పేరు మీదుగా కదిలేముందు అతడి చేతిలో పెన్సిలు అప్రయత్నంగా అక్కడో చుక్క పెట్టింది.

* * * * * *

రాజారావు ఆలోచించాడు. ఆలోచనంటే లాభనష్టాలు బేరీజు వేసుకున్నాడు. తనకింకా సంవత్సర కాలం మాత్రం సర్వీసువుంది. చీఫ్ ఇంజనీరు కాకుండానే రిటైరయిపోతానను కున్నాడు. మంత్రిగారి సెక్రటరీ భరోసాయిచ్చాడు. కంట్రాక్టరు గురవయ్యకు యిచ్చిన మాట నిలబెట్టుకోకపోతే యిద్దరిమధ్యా పదేండ్లుగా వస్తూన్న సంబంధం పుటుక్కున తెగిపోతుంది. రాజారావుకు అది భరించలేని విషయంగా తోచింది. తెగించిన మనసు కనీసం ఈమారైనా ఓ మంచి పని చేయమని పదేపదే చెబుతోంది. ''చేస్తే మనకు జరిగే మంచేముంది''?- రాజారావు మనసును ప్రశ్నించాడు. ''జరిగే చెడు కూడా లేదుకదా''- మనసు ఎదురు జవాబిచ్చింది.

* * * * * *

డ్రాఫ్ట్ లిస్టు పై నుండి క్రింది వరకూ చూస్తే రాజారావుకు మూడు పెన్సిలు చుక్కలు కనిపించాయి. ప్రతీ చుక్కకూ ఓ ప్రత్యేకతవుంది. రాజారావుకు ఏం చేయాలో తోచడం లేదు. వయసు పెరగడం వలన సరిగ్గా ఆలోచించ లేక పోతున్నానేమో నని రాజారావు అనుకున్నాడు. వయసు ప్రస్తావన వచ్చేసరికి- రాజారావుకు మెరుపులా ఆలోచన తట్టింది. అంతే! ఒక నిర్ణయం తీసుకున్నాడు. మరుక్షణం క్వీన్- ఎక్స్ కలిపిన చెక్‌పాక్ వారి క్రిమ్సన్ వయొలెట్ యింకు నింపిన పార్కర్ పెన్ రాజారావు జేబు నుండి బయటకు వచ్చింది. పచ్చగా మెరుస్తున్న దాని బంగారు వన్నె పాళీ ఓ చుక్క వద్ద వయ్యారంగా నిలిచింది. ●



## తల్లి కాబోతున్న పూనమ్

పూనమ్‌ఢిల్లాన్ త్వరలో తల్లి కాబోతున్నదట. ఇదేమంత ఆశ్చర్య కరమైన విషయం కాకపోవచ్చు కాని ఇంగ్లండ్‌లో పురుడు పోసు కుంటుందంటున్నారు. అందు కోసం ఢిల్లాన్ దంపతులు ఇంగ్లండ్ పయనమై వెళ్లారు. అదే రూట్లో వున్న రేఖను తన విషయం గురించి ఆరా తీస్తే నేను మాత్రం బొంబాయిలోనే పురుడు పోసుకుంటానని ఖచ్చితంగా చెప్పేసింది! బొంబాయి వాతావరణానికి బాగా అలవాటుపడింది కదా! అందుకేనేమో!